

యామగాని మధును సన్మానించిన సర్పంచ్ రవి

## కోలుకొండకు శవపేటికను లయన్స్‌క్లబ్ బహూకరణ..

దేవరుప్పుల, అక్టోబర్ 2 : కోలుకొండ గ్రామానికి జనగామ లయన్స్‌క్లబ్ ఆబాదీ పక్షాన ఫ్రీజర్ శవపేటికను బహూకరించారు. లయన్స్‌క్లబ్ సభ్యుడు కోలుకొండకు చెందిన యామగాని మధు తన తండ్రి యామగాని నర్సయ్య జ్ఞాపకార్థం ఈ శవపేటికను సమకూర్చగా గ్రామంలో సోమవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పూర్వగవర్నర్ కన్న పరశురాములు చేతుల మీదుగా స్థానిక సర్పంచ్ కే రవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, జనగామ ఆబాద్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు, కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారి ప్రవీన్, గ్రామస్తులు యామగాని నాగన్న, పాము నారాయణ, గనుపాక ఎల్లయ్య, ఖాసీం, ఇంద్రస్వామి ఉన్నారు.

## పండరి శివశంకర్‌శాస్త్రికి జ్యోతిష్య పండితుల సన్మానం



శివశంకర్ శాస్త్రిని సన్మానిస్తున్న బ్రాహ్మణ సంక్షేమ వేదిక

బచ్చన్నపేట, అక్టోబర్ 2 : బ్రాహ్మణ సంక్షేమ వేదిక తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం శివశ్రీ డాక్టర్ పండరి శివశంకర్‌శాస్త్రికి రెండు తెలుగు రాష్ట్రాల జ్యోతిష్య పండితులు ఘనంగా సన్మానించారు. మేడిపల్లిలోని కన్వెన్షన్ హాల్‌లో ఈ సన్మానం జరిగింది. దీనిలో భాగంగానే మండలంలోని కొడవటూరు గుట్టకు చెందిన త్రి స్వర్ణ కంకణదారులు శివశంకర్‌శాస్త్రికి బ్రాహ్మణ వేదిక ఘనంగా సన్మానించారు. సరస్వతీ ఉపాసకులు బంగారయ్య శర్మ, ప్రముఖ సిద్దాంతి రాజేశ్వర్ శర్మ, దైవాజ్ఞశర్మ, సినీ నటులు కాదంబరి కిరణ్‌కుమార్, పీ ప్రగాఢ జనార్దన్‌రావు, రాకెట్ రాఘవ, బ్రాహ్మణ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## శరణాలయంలో వృద్ధులకు పండ్లు పంపిణీ

దేవరుప్పుల, అక్టోబర్ 2 : దేవరుప్పుల విద్యుత్ ఉద్యోగులు సోమవారం సీతారాంపురంలోని ప్రేమ సదనం అనాథవృద్ధ శరణాలయంలో వృద్ధులకు పండ్లు అందించి ఆదర్శంగా నిలిచారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేయాలనే సంకల్పంతో దేవరుప్పుల, కడవెండి లైన్‌మెన్లు రాజేశ్వర్, రజినీకాంత్ ఆధ్వర్యంలో అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులను పరామర్శించి, తామున్నామంటూ పండ్లు, బిస్కెట్లు అందజేవారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులను అనాథలుగా చూడొద్దని, చివరి వరకు ప్రేమతో సాకాలన్నారు. వృద్ధ శరణాయాల్లో చేరిన వారిని సేవాభావంతో తోచిన సాయం చేయాలని పిలుపునిచ్చారు. జూనియర్ లైన్‌మెన్ కుమార్, అశోక్, చందర్ ఉన్నారు.

## కొడకండ్లలో గ్రామసభ

కొడకండ్ల, అక్టోబర్ 2: గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్‌ల ఫోరం మం డలాధ్యక్షుడు, సర్పంచ్ పీ మధుసూదన్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ పసునూరి మధుసూదన్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో కొడకండ్ల మం డలకేంద్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామ న్నారు. కో ఆప్షన్ నజీర్, ఎంపీటీసీ విజయలక్ష్మి, కార్యాదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు రాములు, మహమ్మద్ షన్నా, ముత్యం అంజయ్య, పనస శారద తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరిని గెలిపించుకుంటామంటూ ఏకగ్రీవ తీర్మానం..

లింగాలఘనపురం; అక్టోబర్ 2: మండలంలోని రెండు గూడెంలు కడియం శ్రీహరిని గెలిపించుకుంటా మంటూ సోమవారం ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి. కడియం శ్రీహరి సోమవారం మండలంలోని 8 గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశాలను ఏర్పాటు చేసి పర్యటించారు. ఈ క్రమంలో మందోనిగూడెం, చిక్కులోని గూడెం గ్రామస్తులు మందోనిగూడెంలోనే సమావేశమయ్యారు. మందోనిగూడెం, చిక్కులోనిగూడెం రెండింటిని కలిపి నూతన గ్రామ పంచాయతీగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మందోనిగూడెం వాసి బోళ్ల సత్యనారాయణను ఏకగ్రీవ సర్పంచ్‌గా, చిక్కులోనిగూడెంకు చెందిన చిక్కుడు రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 540 ఓటర్లున్న రెండు గూడెం వాసులు కడియం శ్రీహరిని గెలిపించుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు చిక్కుడు వెంకటేశ్ నాయకుడు సోమన బోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత మార్గం సదా అనుసరణీయం

- అహింసా మార్గంలోనే గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు
- బాపూజీ స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ సాధించారు
- రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- జాతిపిత అడుగు జాడల్లో నడుద్దాం
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- పబ్లిక్‌గార్డెన్‌లో గాంధీజీ విగ్రహం వద్ద నివాళి



పబ్లిక్‌గార్డెన్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఎర్రబెల్లి, చీఫ్‌విప్ దాస్యం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 2 : సత్యం, అహింస మార్గంలో బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు గాంధీ అని, ఆయన చూపిన మార్గం సదా అనుసరణీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని గాంధీ విగ్రహానికి చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గాంధీ మార్గంలోనే స్వరాష్ట్రం సాధించి, వలసలు తగ్గించిన మహనీయుడు మన సీఎం కేసీఆర్ అని అన్నారు. దేశానికి గాంధీజీ స్వాతంత్ర్యం తెస్తే, మన రాష్ట్రానికి కేసీఆర్ స్వాతంత్ర్యాన్ని తెచ్చారన్నారు. గాంధీ కలలను సాకారం చేసిం ది సీఎం కేసీఆరే అని అన్నారు. గాంధీ ఎప్పుడూ గ్రామా లు అభివృద్ధి చెందాలని కోరుకునేవారని, వలసలు తగ్గినప్పుడే గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఆ మాటలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామాన్ని కడిగిన ముత్యంలా తయారు చేశామన్నారు. మన గ్రామాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దామని, స్వచ్ఛభారత్‌లో మన రాష్ట్రమే నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఆదర్శ గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తే మన రాష్ట్రమే నంబర్ వన్ స్థానంలో ఉం టుందన్నారు. దేశంలో సంపూర్ణ ఓడీఎఫ్ రాష్ట్రం కూడా మన తెలంగాణనేనని అన్నారు. ఇవే గాక రైతులకు నూతన రెవెన్యూ చట్టం, రైతు బంధు, రైతు బీమా లాం టి పథకాలు అందజేసి, వారి కష్టాలు తీరుస్తున్నారన్నారు. చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలని సూచించారు.

## కార్మికలోకానికి అండగా ఉంటా : చీఫ్ విప్

కాజీపేట, అక్టోబర్ : సంఘటిత, అసంఘటిత కార్మిక లోకానికి అన్ని వేళలా అండగా ఉంటానని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కడపికొండ ఆర్వోబీ వద్ద స్థానిక పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ ఆరో వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చీఫ్‌విప్ పాల్గొని మాట్లాడుతూ నగరంలోని అసంఘటిత కార్మికులతో తమ కుటుంబానికి 30 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. కార్మికుల కష్ట సుఖాల్లో అండగా ఉంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నగరంలో రూ.రెండు కోట్లతో నిర్మించనున్న కార్మిక భవనానికి 6న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఆ రోజు జరిగే సభకు అన్ని వర్గాల కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కార్మిక లోకమంతా తనకు అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అసోసియేషన్ నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో టీజీఏ రాష్ట్ర అధ్యక్షుడు, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, ఎలకంటి రాములు, కార్మిక సంఘాల నాయకులు మల్లేశం, తేలు సారంగపాణి, పాలడుగుల శివకుమార్, కాటపురం రాజు, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, అసోసియేషన్ నాయకులు భాస్కర్, సురేశ్, రాజు, శేషాద్రి, బండి విజయ్, బీఆర్‌ఎస్ నాయకులు సుంచు కృష్ణ, మర్యాల కృష్ణ, సుధాకర్, సాదిక్, ఎల్లేశ్, ఎండీ సోని, మహమూద్, జేరిపోతుల వెంకటేశ్వర్లు, మతిన్, గోవర్ధన్, పోతుల సాంబయ్య, భిక్షపతి, విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

- అతివల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పెద్దపీట
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- మహిళా సంఘాలకు రూ. 2కోట్ల రుణాల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి, అక్టోబర్ 2 : మహిళా స్వశక్తి సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో పాటు రూ.37లక్షలతో ఎల్కతుర్తిలో నిర్మించిన మండల శ్రీశక్తి భవనాన్ని మంగళవారం జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలకే పెద్దపీట వేశారన్నారు. మండలంలో గృహలక్ష్మి కింద 2160 మంది అర్హులు ఉంటే ఇందులో 360 గృహాలు మొదటి విడతగా మంజూరయ్యాయని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు కల్యాణలక్ష్మి కింద 1622 మందికి రూ.14.74కోట్లు అందించినట్లు వివరించారు. సీఎం కేసీఆర్ గొప్ప దార్శనీకుడని, ఆయన సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి మహిళల దీవెనలు కావాలని కోరారు.

**రుణాల పంపిణీ, శంకుస్థాపనలు**

మండలంలోని దామెర, కోతులనడుమ, దండేపల్లి, సూరారం గ్రామాల్లో రోడ్డు పనులకు శంకుస్థాపనతో పాటు ఎల్కతుర్తిలో శ్రీశక్తి భవనాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతలపల్లి మీదుగా దామెర వరకు రూ.1.50కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, దామెర నుంచి సోమదేవరపల్లి వరకు రూ.46లక్షలతో నిర్మించే రోడ్డు, కోతుల నడుమ నుంచి వీరనారాయణపూర్ వరకు రూ.63లక్షలతో బీటీ రోడ్డు రెన్యువల్, దండేపల్లిలో రూ.కోటితో నిర్మించే సీసీ రోడ్డు, సూరారంలో రూ.37లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాలకు రూ.2 కోట్ల రుణాలను అందజేశారు. కాగా, మహిళలు గ్రామైక్య సంఘాల భవనాలు కావాలని ఎమ్మెల్యేను కోరగా స్థలాలు ఉన్న అందరికీ రెండు రోజుల్లో రూ.10 లక్షలతో భవనాలను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలువురు బాధితులను ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, రైతుబంధు కో ఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తంగెడ మహేందర్, సొసైటీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, ఎంపీడీవో తూర్పాటి సునీత, ఐకేపీ ఏపీఎం రవీందర్, పీఆర్ ఏఈ ప్రణవ్, సర్పంచ్‌లు కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, బోయినపల్లి రజిత, చదిరం వసంత, పుట్ట ప్రమీల, కుర్ర సాంబమూర్తి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, వేముల రజిని, గొర్రె ఆదాం, చెవుల కొమురయ్య, గ్రామైక్య సంఘం మండల అధ్యక్షురాలు స్వర్ణలత, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, నాయకులు గొల్లె మహేందర్, పిట్టల మహేందర్, దేవేందర్‌రావు, గుండా ప్రతాప్‌రెడ్డి, లోకిని సూరయ్య, అల్లకొండ రాజు, హింగె శివాజీ, మేకల కోమల, గొడిశాల వినయ్, శ్రీకాంత్‌యాదవ్, మహిపాల్‌రెడ్డి, రవీందర్‌రావు, సాతూరి వెంకన్న పాల్గొన్నారు.